ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 15.09.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్ల వల్ల పర్యాటక పరిశ్రమకు ఊపు లభిస్తుందని ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.
2. విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే చూడకుండా సాంకేతిక రంగంలో ఉన్న అవకాశాలను కూడా అన్వేషించాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధాన్కడ్ ఈరోజు చెప్పారు.
3. కోల్కతాలోని ఆర్ జి కార్ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్ అత్యాచారం హత్య కేసు పైన సుప్రీంకోర్టు మంగళవారం నాడు విచారణ కొనసాగిస్తుంది.
4. చైనాలో, ఫిలిప్పీన్స్ లో, మధ్య యూరప్ లో తూఫాన్లు, భారీ వర్షాలు, వరదలతో విధ్వంసం జరుగుతోంది.

**PM-VANDE BHARAT TRAINS:** వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్ల వల్ల పర్యాటక పరిశ్రమకు ఊపు లభిస్తుందని ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు . ఈరోజు జార్ఖండ్లో ఆరు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు ప్రధానమంత్రి జండా ఊపి ప్రారంభించారు. ఈ ఉదయం జంషెడ్పూర్ వెళ్లేందుకు రాంచి విమానాశ్రయం చేరుకున్న నరేంద్ర మోడీ వాతావరణం ప్రతికూలంగా ఉండడంతో విమానాశ్రయం నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ రైళ్ళను ప్రారంభించారు . టాటా నగర్ పాట్నా తో సహా ఆరు రైళ్లు జార్ఖండ్లో కొత్తగా ప్రారంభమయ్యాయి . 660 కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ రైల్వే ప్రాజెక్టను కూడా ఆయన జాతి అంకితం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ వందే భారత రైళ్ల వల్ల తూర్పు భారతదేశంలో ముఖ్యంగా ఝార్ఖండ్ పోరుగు రాష్ట్రాల్లో ఆర్థిక సాంస్కృతిక కార్యకలాపాలు మెరుగవుతాయని చెప్పారు . కేంద్ర ప్రభుత్వం జార్ఖండ్ సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం లబ్ధిదారులకు తొలి వాయిదా ను కూడా ఈ సందర్భంగా ఆయన విడుదల చేశారు. 32 కోట్ల రూపాయలను లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేశారు. కొత్తగా నిర్మించిన 46 వేల ఇళ్ళ గృహప్రవేశ కార్యక్రమం కూడా ఈ సందర్భంగా జరిగింది. రానున్న ఐదేళ్లలో

రెండు కోట్ల ఇళ్ళు అదనంగా నిర్మిస్తారని మోడీ తెలియజేశారు . గిరిజన దళిత దివ్యాంగ మహిళ వర్గాలు అణచివేతకు గురైన వర్గాలు మన దేశానికి ప్రాధాన్యత వర్గాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు . పీఎం ఆవాస్ యోజన వల్ల ఆయా ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కూడా ఆయన అన్నారు. అనంతరం జంషెడ్పూర్ లో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆయన సంతాల్ పరగణ కొల్హాన్ ప్రాంతాల్లో రూపు రేఖలు జనాభా స్వరూపం వేగంగా మారిపోతున్నాయని రోహింగ్యా బాంగ్లాదేశీ చొరబాటుదారుల నుంచి ఈ ప్రాంతాలకు పెద్ద ప్రమాదం ఉందని ఆయన అన్నారు . గిరిజన జనాభా తగ్గుతుండగా చొరబాటుదారుల సంఖ్య పెరుగు తోందని ప్రధానమంత్రి చెప్పారు . జంషెడ్పూర్ లోని గోపాల్ మైదానంలో పరివర్తన రాలిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. జార్ఖండ్ ముక్తి మోర్చా రాష్ట్రీయ జనత దళ్ కాంగ్రెస్ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని మైనారిటీల బుజ్జగింపు వారికి ఎజెండాగా మారిందని ఆయన అన్నారు. ఈ మూడు పార్టీలు ఝార్ఖండ్ కు అతిపెద్ద శత్రువులని అంటూ ఆయన అధికార దాహంతో ఈ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలు మాత్రమే నెర పుతున్నాయని అన్నారు . ఈ ఏడాది చివర్లో జరిగే శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది అని ఆయన చెప్పారు.

**BJP – KEJRIWAL:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా ప్రకటన తనపై ఉన్న అవినీతి ఆరోపణలను ఆయన ఆమోదించినట్లు నేరుగా రుజువు చేస్తోందని భారతీయ జనతా పార్టీ వ్యాఖ్యానించింది . ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ రోజు మాట్లాడుతూ పార్టీ ప్రతినిధి సుధాంశు త్రివేది అరవింద్ కేజ్రివాల్ రాజీనామా కేవలం రాజకీయ చర్య మాత్రమే కాదని తమ పార్టీలో అంతర్గతంగా నెలకొన్న సంక్షోభానికి ఫలితం కూడా అని అన్నారు. ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవా మాట్లాడుతూ.. తాను నిజాయితీపరుడనని కేజ్రివాల్ చేస్తున్న ప్రకటనలలో నిజం లేదని ఢిల్లీ మద్యం విధానాన్ని ఎందుకు ఉపసంహరించారో చెప్పాలని అన్నారు . అంతకుముందు అరవింద్ కేజ్రీవాల్ రెండు రోజుల్లో తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేనున్నట్లు ప్రకటించారు . ఆమ్ ఆద్మీ పార్టీ శాసనసభ్యుల సమావేశం నిర్వహించి కొత్త ముఖ్యమంత్రిని ఎంపిక చేసుకుంటారని ఆయన చెప్పారు . వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరగనున్న ఢిల్లీ శాసనసభ ఎన్నికలను ఈ ఏడాది నవంబర్లో మహారాష్ట్ర ఎన్నికలతో పాటు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు పార్టీ కార్యకర్త లను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రజలు తమ తీర్పు ఇచ్చేంతవరకు తాను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని స్పష్టం చేశారు. శుక్రవారం నాడు సుప్రీంకోర్టు మద్యం కుంభకోణం విధానం కేసులో ఆయనకు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

**VICE PRESIDENT - DIGITAL TOWER:** విద్యార్థులు కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే చూడకుండా సాంకేతిక రంగంలో ఉన్న అవకాశాలను కూడా అన్వేషించాలని ఉపరాష్ట్రపతి జగదీప్ ధాన్కడ్ ఈరోజు చెప్పారు . డిజిటల్ టవర్ వంటి మౌలిక సదుపాయాలు ఇటువంటి అవకాశాలను పుష్కలంగా అందుబాటులోకి తీసుకువస్తాయని ఆయన అన్నారు . నాగపూర్ లోని రాందేవ్ బాబా విశ్వవిద్యాలయంలో డిజిటల్ టవర్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు . మహారాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 12 అంతస్తుల డిజిటల్ టవర్లో డిజిటల్ తరగతులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వివిధ సౌకర్యాలు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థుల అవసరాలు తీర్చే వివిధ వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు . కృత్రిమ మేధస్సు మెషిన్ లర్నింగ్ బ్లాక్ చైన్ వంటి అత్యధిక పరిజ్ఞానాల గురించి ప్రస్తావిస్తూ ఉపరాష్ట్రపతి ఈ సాంకేతిక పరిజ్ఞానాలను సవాళ్లుగానూ అవకాశాలుగాను కూడా పరిగణించాలని అన్నారు.

**SC - R.G. KAR:** కోల్కతాలోని ఆర్ జి కార్ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్ అత్యాచారం హత్య కేసు పైన సుప్రీంకోర్టు మంగళవారం నాడు విచారణ కొనసాగిస్తుంది . ఆర్ జి కార్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో గత నెల ఒక జూనియర్ డాక్టర్ పై అత్యాచారం హత్య అనంతరం సుప్రీంకోర్టు ఈ కేసును స్వచ్ఛందంగా విచారణకు చేపట్టింది ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ DY చంద్రచూడ్ అధ్యక్షతన గల ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం సిబిఐ ఈ కేసులో సమర్పించిన తాజా నివేదికను పరిశీలిస్తుంది . అంతకుముందు ఆర్ జి కార్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ తల పోలీస్ స్టేషన్ మాజీ ఆఫీసర్ ఇన్చార్జ్ అభిజిత్ మండల్ను సిబిఐ నిన్న అరెస్టు చేసింది. జూనియర్ డాక్టర్ మృతదేహాన్ని ఆసుపత్రి ఆవరణలో సెమినార్ హాల్లో కనుగొన్నప్పుడు తల పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ గా మండల్ ఉన్నారు అంతకుముందు సిబిఐ కళాశాలలో ఆర్థిక అవకతవకలకు సంబంధించి సందీప్ ఘోష్ ను అరెస్టు చేసింది. గతవారం జరిపిన విచారణలో సుప్రీంకోర్టు ఈనెల 17వ తేదీ కల్లా తాజాగా స్టేటస్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించింది. కోల్కత్త ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ పైన అత్యాచారం హత్య కేసు అత్యంత దారుణమని దేశవ్యాప్తంగా డాక్టర్ల భద్రతకు సంబంధించి ముఖ్యమైన ప్రశ్నలు లేవనెత్తుతోందని సుప్రీంకోర్టు పేర్కొంది . దేశవ్యాప్తంగా డాక్టర్ల భద్రత కోసం ఒక నేషనల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి సిఫారసులు పొందాలని కూడా కోర్టు ఆదేశించింది. మరోపక్క సందీప్ ఘోషను అభిజీత్ మండల్ను మూడో రోజుల సిబిఐ కస్టడీ కి అప్పగించారు.

**Bandi sanjay**: కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనిషన్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో హైదరాబాద్ విమోచన దినోత్సవంపై ఏర్పాటైన ఫొటో ప్రదర్శనను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో కొమురం భీం, చాకలి ఐలమ్మ, స్వామి రామనందతీర్థ, కొండా లక్ష్మణ్ బాపూజీ, బూర్గుల రామకృష్ణారావు వంటి స్వాతంత్ర్య యోధుల పాత్రను, పరకాల ఊచకోత, బైరాన్ పల్లి ఘటన, రజాకార్ల అత్యాచారాలు, ఆపరేషన్ పోలో వంటి పోరాట ఘట్టాలను వర్ణించే ఫొటోలను ప్రదర్శిస్తున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ , CBC ఫోటో ప్రదర్శన గత చరిత్రను , హైదరాబాద్ విమోచన ఘట్టాలను, ప్రజల బాధలు నేటి తరానికి చెప్పారని అన్నారు. 70 ఏళ్ళ పైగా ఈ చరిత్రను మరుగు పరిచారని అన్నారు.

**PRESIDENT MILAD:** రేపు మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును మిలదున్నబీ పండుగగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఒక సందేశం ఇస్తూ రాష్ట్రపతి ప్రేమ సౌభ్రాతృత్వం భావనలను మరింత పటిష్టం చేసేలాగా మహమ్మద్ ప్రవక్త అందరికీ స్ఫూర్తిని ఇచ్చారని సమాజంలో సమానత్వం సామరస్యం సాధించాలని ఇతరుల పట్ల కరుణా భావంతో ఉండి మానవాళికి సేవ చేయాలని ఆయన ప్రవచించారని చెప్పారు. పవిత్ర ఖురాన్ ప్రాతిపదికగా పాఠాలు నేర్చుకుని శాంతియుత సమాజం కోసం ప్రజలు కృత నిశ్చయంతో పని చేయాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు.

**CHINA-TYPHOON BEBINCA :** చైనాలో తూర్పు సముద్ర తీరం వైపు బలమైన తుఫాను దూసుకు రావడంతో అనేకచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బీజింగ్ అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ బిబింకా అనే ఈ తుఫాను షాంఘై సమీపంలో తీరం దాటవచ్చునని ఈ అర్థరాత్రి లేదా రేపు ఉదయం లోపల తీరం దాటే ప్రమాదం ఉందని తెలియజేస్తుంది జనాభాతో కిక్కిరిసి ఉండే ఈ ప్రాంతాల్లో తుఫాను వల్ల భారీ వర్షాలు కుండపోత వర్షాలు కురుస్తాయని స్థానికంగా చిన్న తుఫాను లు రావచ్చునని హెచ్చరించింది ఫిలిప్పీన్స్ లో బెబింకా తుఫాను కారణంగా ఇప్పటికే ఆరుగురు మరణించారు ఇద్దరు ఆచూకీ లేకుండా పోయారు. ఈ ఏడాది జనవరి నుంచి ఫిలిప్పీన్స్ పై విరుచుకుపడ్డ తుఫాన్లలో ఇది ఆరవది 300 గ్రామాల్లో రెండు లక్షల మందికిపైగా జనాభా దీనివల్ల తీవ్రంగా ఇక్కట్ల పాలయ్యారు. మరోపక్క మధ్య తూర్పు యూరప్ ప్రాంతాల్లో బోరిస్ తుఫాన్ కారణంగా విధ్వంసం కొనసాగుతోంది . పోలాండ్ నుంచి రొమేనియా వరకు అనేక

నదులు కుండపోత వర్షాల కారణంగా ఉప్పొంగి ప్రవహిస్తుండగా చెక్ రిపబ్లిక్ పోలాండ్ దేశాల్లో గత మూడు దశాబ్దంలో అతి బీభత్సమైన వరదలు నెలకొన్నాయి.

**PKM : SAPNA DP-I 15.09.2024**

**PM-VANDE BHARAT TRAINS**

Prime Minister Narendra Modi today flagged off six Vande Bharat trains, including Tatanagar-Patna through video conferencing from Ranchi airport. The flag off event of six Vande Bharat trains was scheduled in Jamshedpur. He also laid the foundation stone and dedicated various Railway Projects of Jharkhand worth more than 660 crore rupees to the nation.

Mr. Modi reached Ranchi airport this morning to proceed for Jamshedpur but his helicopter could not take off due to low visibility and inclement weather.

Addressing people through video conferencing Prime Minister Narendra Modi said the operation of Vande Bharat trains will enhance economic and cultural activities in Eastern India including Jharkhand and neighboring states. Mr. Modi said these trains will boost the tourism industry. It will also increase job opportunities. He said the centre is committed for all round development of Jharkhand.

Prime Minister Modi also released the first installment of Pradhan Mantri Awas Yojana- Gramin to beneficiaries. Rupees 32 crore was digitally transferred to the bank account of beneficiaries. Besides sanction letter of 32 thousand houses were distributed. Housewarming ceremony for the newly constructed 46 thousand beneficiaries was also held.

Addressing people Mr. Modi said two crore additional houses will be constructed in next five years. He said Tribal, Deprived, Dalit, Divyang and Women are on the priority list of the country. Mr. Modi said PM Awas Yojana will increase activities and job opportunities in respective areas.

Meanwhile, the Prime Minister left for Jamshedpur by road to address a public meeting at Gopal Maidan.